క్లుప్తంగా

కార్యకర్తలను కాపాడుకుంటా..



నర్సంపేట : బీఆర్ఎస్‌లో చేరిన కార్యర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుగ్గొండి మండలం మహ్మదాపురం గ్రామానికి చెందిన 33 బీజేపీ, కాంగ్రెస్ కుటుంబాలు, బీజేపీ నల్లబెల్లి మండల అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, కన్నారావుపేట బీజేపీ గ్రామ అధ్యక్షుడు ఇట్టే నిరంజన్‌రెడ్డి శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఎల్‌ఓసీ అందజేత

నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన గుగ్గిళ్ల ఉమ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమెకు మంజూరైన ఎల్‌ఓసీని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్, నర్సంచ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భాస్కర్



నర్సంపేట రూరల్ : ఎన్ఎస్‌యూఐ నర్సంపేట వర్కింగ్ పెసిడెంట్‌గా మండలంలోని మహేశ్వరం గ్రామానికి చెందిన చిలుపురి భాస్కర్‌ను నియమిస్తూ మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచన మేరకు జిల్లా అధ్యక్షుడు జయ్యారపు అఖిల్ ఉత్తర్వులను శనివారం జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే మాధవరెడ్డికి, నాయకులకు భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

వైద్యశిబిరం



గీసుకొండ : మండలంలోని దస్రుతండాలో మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. జ్వర పీడితుల రక్త నమూనాలు సేకరించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు సుష్మ, సీహెచ్‌ఓ మధుసూదన్‌రెడ్డి, నందనాయక్‌తండా సబ్‌సెంటర్ వైద్యాధికారి సదానందం, హెచ్‌ఏ లచ్చన్న, సర్పంచ్ సరోజన, ఎంపీవో ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి సహజ, బీఆర్ఎస్ నాయకుడు రడం భరత్ పాల్గొన్నారు.

'అసిస్టెంట్ కుక్'కు దరఖాస్తుల ఆహ్వానం

పర్వతగిరి : మండల కేంద్రంలోని కేజీబీవీలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ ఉద్యోగానికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ సత్యనారాయణరావు, నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. మండలానికి చెందిన 18 నుంచి 45 ఏళ్ల వరకు వయస్కులై 7వ తరగతి ఉత్తీర్ణత సాధించిన మహిళలు ఈనెల 8 నుంచి 12వ తేదీ వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలలో దరఖాస్తు చేయాలని సూచించారు. అభ్యర్థులు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఏడో తరగతి ఉత్తీర్ణత పత్రంతోపాటు కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని వివరించారు. ఇతర వివరాల కోసం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మాను సెల్ నంబర్ 7680946704లో సంప్రదించాలని పేర్కొన్నారు.

మాజీ జెడ్పీటీసీ మృతి

గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తి హవేలికి చెందిన మాజీ జెడ్పీటీసీ సూరం రంగారెడ్డి (75) హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఆయన గతంలో పీఏసీఎస్ చైర్మన్‌గా, సర్పంచ్‌గా రైతులకు, ప్రజలకు సేవలు అందించారు. కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడిగా, పీసీసీ సభ్యుడుగా కొనసాగారు. ఇటీవల బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ మంత్రి కొండా సురేఖ గ్రామానికి శనివారం చేరుకుని రంగారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, ఎంపీపీ బీమగాని సౌజన్య, జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, తదితరులు పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు.

పరామర్శ

చెన్నారావుపేట : మండలంలోని జల్లి గ్రామానికి చెందిన ఇరుకుల మార్కండేయ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే దొంతి వెంట టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కలపెల్లి రవీందర్ రావు, ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య, తోకల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు సిద్దన రమేశ్, తప్పెట రమేశ్, తదితరులున్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన

● మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



చెన్నారావుపేట : మేనిఫెస్టో పత్రాలతో మాధవరెడ్డి, తదితరులు

చెన్నారావుపేట : కాంగ్రెస్‌తోనే ప్రజలకు సంక్షేమ పాలన అందుతుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని కోనాపురంలో శనివారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ప్రజలకు ఆయన మేనిఫెస్టో ప్రతాలు అందించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను వంచిస్తోందని విమర్శించారు. విజయభేరి సభలో కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన 6 గ్యారెంటలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. అనంతరం గ్రామంలోని బీఆర్ఎస్, బీజేపీ నుంచి 10 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరాయి. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కళ్లెపు రాజశేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు కీసరి రమేశ్, ఉపసర్పంచ్ మండల నర్సింహరాములు, మాజీ ఎంపీటీసీ ఆవుల రాములు, సొసైటీ డైరెక్టర్ ఎడ్ల మంజుల, నాయకులు నారాయణరెడ్డి, సదానందం, పురం మల్లయ్య, లింగమూర్తి, నాగరాజు, జనార్దన్, సారంగం, దేవేందర్, వెల్దె రఘు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటలో నిర్వహించిన కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీలు సంపన్నుల జేబులు నింపేందుకు పని చేస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు బిక్కి మురళి, ఎంపీటీసీ పూల్‌సింగ్, నాయకులు రవి, మధు, వెంకన్న, ఉపేందర్, వెంకటేశ్వర్లు, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని చాపలబండలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి వివరించారు. తెలంగాణ ఇచ్చిన ఘనత ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీకే దక్కుతుందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిస్తేనే ప్రజలకు సుపరిపాలన అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగె నర్సింగరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఎడెల్లి శ్రీనివాసరెడ్డి, అల్లాటి ప్రభు, ఉడుత ఓదేలు, రాగం కట్టయ్య, తోకల ఆదిరెడ్డి, ఆరె వీరారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరిగె ప్రవీణ్‌కుమార్, బోనగిరి రాజు, దేవేందర్, ఉదయ్, కోరె రాజేశ్, అమ్మ రోహిత్ పాల్గొన్నారు.



దుగ్గొండిలో..

మహిళలకు ప్రభుత్వ కానుకగా చీరలు



సంగెం: చీరెలు అందిస్తున్న ఎంపీపీ, నాయకులు



రాయపర్తిలో..



రాయపర్తిలో..

సంగెం : రాష్ట్ర ప్రభుత్వం పండుగ కానుకగా మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తోందని ఎంపీపీ కళావతి తెలిపారు. మండలంలోని గాంధీనగర్, కుంటపల్లి తదితర గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో మహిళలకు శనివారం ఆమె చీరెలు పంపిణీ చేసి మాట్లాడారు. పేద మహిళలు సైతం పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచులు రావిపాటి ఏకాంబ్రం, కావటి వెంటకయ్య, వార్డు సభ్యులు, నాయకులు ఎలగోయ లింగయ్య, పురం శ్రీనివాస్, బుసాని మొగిలయ్య, జున్న దేవేందర్ పాల్గొన్నారు.

రాయపర్తి : మండలంలోని సన్నూరులో మహిళలకు సర్పంచ్ నలమాస సారయ్య బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జన్ను అనిల్, ఉపసర్పంచ్ కొమురుమల్లు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పోతుల కొమురుమల్లు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్దన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్, పంచాయతీ కార్యదర్శి రఘు, వార్డు సభ్యులు నీరటి బుచ్చమ్మ, చిదురు రజిత, బొట్ల గౌరమ్మ, నాగుల బాబు, ఏపీఎం కాంతయ్య, వీఓఏలు ఉమ, కరుణ, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం

నర్సంపేట రూరల్ : విద్యార్థుల బంగారు భవిష్యత్తే లక్ష్యంగా బిట్స్‌లో పలు వర్క్‌షాప్‌లు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి తెలిపారు. మండలంలోని లక్నెపల్లిలోని ఆ కళాశాలలో 'ప్రోగ్రామింగ్ ఎసెన్షియల్స్ ఇన్ పైథాన్ సాఫ్ట్‌వేర్' అంశంపై నిర్వహించిన మూడ్రోజుల వర్క్‌షాప్ శనివారం ముగిసింది. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వర్క్‌షాప్‌లో నేర్చుకున్న అంశాలతో విద్యార్థులకు పరిశ్రమల్లో ఇంజినీర్లుగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ హరిహరన్, సివిల్ విభాగాధిపతి డాక్టర్ ఎం.పళనిసామి, బాలాజీ విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, ఏఓ సురేశ్, వర్క్‌షాప్ కోఆర్డినేటర్ యాకూబ్‌అలీ, క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

హోం మంత్రి క్షమాపణ చెప్పాలి



పర్వతగిరి : గన్‌మెన్‌పై చేయి చేసుకున్న రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ వెంటనే క్షమాపణ చెపాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ డిమాండ్ చేశారు. మండలంలోని దేవీలాల్‌తండాలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విధి నిర్వహణలో ఉన్న గన్‌మెన్‌పై హోం మంత్రి చేయి చేసుకోవడం దుర్మార్గమన్నారు. సమావేశంలో ఆ పార్టీ అన్నారం గ్రామ కమిటీ అధ్యక్షుడు గొడుగు రమేశ్, నాయకులు వీరన్న, యాకూబ్‌నాయక్, పోకల శంకర్, భాస్కర్‌నాయక్, లచ్చునాయక్, పంతులునాయక్, దామెర సదయ్య, గడ్డం జనార్దన్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భాస్కర్‌నాయక్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ప్రశాంత్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బొట్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక వికాసం



సంగెం : క్రీడా కిట్లు అందజేస్తున్న ఎంపీటీసీ



దుగ్గొండిలో..

సంగెం : క్రీడలతో శారీరక, మానసిక వికాసం కలుగుతుందని ఎంపీటీసీ గూడ సంపత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గవిచర్లలో యువతకు కేసీఆర్ క్రీడా కిట్లను సంపత్‌రెడ్డి శనివారం అందజేసి మాట్లాడారు. గ్రామీణ యువత క్రీడల్లో ఆసక్తి పెంచుకుని రాణించాలని సూచించారు. ఖాళీ సమయాల్లో క్రీడలు ఆడాలని చెప్పారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చెన్నూరి యాకయ్య, మాజీ ఎంపీటీసీ దొనికెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని మైనంపల్లిలో క్రీడాకారులకు ఎంపీపీ కాట్ల కోమల శనివారం క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. క్రికెట్, వాలీబాల్ కిట్లతోపాటు క్రీడా సామగ్రి అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణప్రసాద్, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ కాట్ల భద్రయ్య, పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పసుపు బోర్డు ఏర్పాటుతో ప్రయోజనం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు, రైతులు

పర్వతగిరి : పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అన్నారు. మండలంలోని ఏనుగల్‌లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడారు. ప్రధాని మోదీ తెలంగాణకు పసుపు బోర్డు, గిరిజన యూనివర్సిటీ ప్రకటించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కుడికాల శ్రీధర్, 43వ డివిజన్ అధ్యక్షుడు రాంరెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వినోద్, తదితరులు పాల్గొన్నారు.

మెటల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



రాయపర్తి : మండలంలోని మైలారంలోని పెద్దమ్మ గుడి నుంచి చెరువు కట్ట వరకు చేపట్టిన మెటల్ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ సుమతి యాదవరెడ్డితో కలిసి జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ గాడిపెల్లి వెంకన్న, నాయకులు లేతాకుల మాధవరెడ్డి, గబ్బె యాకయ్య, గూడెల్లి వెంకన్న, పరుపాటి రవీందర్‌రెడ్డి, గాడిపెల్లి రాములు, బోయిని పెద్దులు, వెంకటయ్య, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రమేశ్‌కు గౌడ కులస్తుల మద్దతు



ఎమ్మెల్యే రమేశ్‌కు తీర్మాన ప్రతిని అందజేస్తున్న ఏకాంతం, తదితరులు

పర్వతగిరి : వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌కు మద్దతు తెలుపుతూ మండలంలోని రోళ్లకల్ గ్రామ గౌడ కులస్తులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్షుడు నాగపురి రాజా ఆధ్వర్యంలో కులస్తులు ఎమ్మెల్యే రమేశ్‌ను శనివారం కలిసి తీర్మాణ ప్రతిని అందజేశారు. మద్దతు తెలిపినందుకు గౌడ కులస్తులకు ఎమ్మెల్యే రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏకాంతం, తదితరులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' పనులు వేగవంతం చేయాలి



ఇళ్లను పరిశీలిస్తున్న ఏఈ రమేశ్‌కుమార్

సంగెం : గృహలక్ష్మి పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ (పీఆర్) శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) రమేశ్‌కుమార్ కోరారు. మండలంలోని గవిచర్ల గ్రామంలో కొనసాగుతున్న గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలను శనివారం ఆయన సందర్శించి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడారు. నిర్మాణాలను పరిశీలించి ప్రభుత్వ సాయం అందించనున్నట్టు తెలిపారు. ఇళ్ల నిర్మాణాలపై ఫొటోలు తీసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దొనికెల రమ శ్రీనివాస్, ఎంపీటీసీ సంపత్ రెడ్డి, ఉపసర్పంచ్ యాకయ్య, పంచాయతీ కార్యదర్శి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ'లో సీడీపీఓ పరిశీలన



అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలిస్తున్న సీడీపీఓ విద్య

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను సీడీపీఓ విద్య శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సెంటర్ శిథిలావస్థకు చేరిన క్రమంలో అద్దె భవనంలోకి మార్చుతామన్నారు. ఈ మేరకు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మంజుల, రాధ, తదితరులు పాల్గొన్నారు.

రేపటి కేటీఆర్ సభకు తరలిరండి



మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి : రేపు (9న) తొర్రూరులో తలపెట్టిన రాష్ట్ర మంత్రి కేటీఆర్ బహిరంగ సభకు బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలిరావాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కోరారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఆరు కార్డులని ప్రగల్బాలు పలుకుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రకటించినపుడు కాంగ్రెస్ అడ్రస్ ఉండదన్నారు. ఇండ్లు లేని ప్రతీ ఒక్కరికి కట్టించేలా చొరవ తీసుకుంటామని తెలిపారు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలందరికీ గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతీ ఒక్కరిని కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, పార్టీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తెలంగాణే ధ్యేయం



ఆశీర్వాద యాత్రలో మదన్‌కుమార్, తదితరులు

చెన్నారావుపేట : సామాజిక తెలంగాణే ధ్యేయంగా బీఎస్పీ ముందుకు సాగుతోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గుండాల మదన్‌కుమార్ తెలిపారు. మండలంలోని కోనాపురం, లింగాపురం, గొల్లపల్లి, గురిజాల గ్రామాల్లో శనివారం నిర్వహించిన ప్రజాఆశీర్వాద యాత్రలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సమీకరణాలు మారుతున్నాయని చెప్పారు. ప్రజలు బీఎస్పీ వైపు చూస్తున్నారని తెలిపారు. రైతుబంధు పథకం భూస్వాములకు వరంగా, కౌలు రైతులకు అందని ద్రాక్షగా మారిందని విమర్శించారు. పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు వాగ్దానాలను నెరవేర్చకపోగా మోసపూరిత హామీలతో మళ్లీ ఓట్ల కోసం వస్తారని చెప్పారు. వారిని నమ్మొద్దని ప్రజలకు సూచించారు. బీఎస్పీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మాసాని రమేశ్, జిల్లా నాయకులు గజ్జి దయాకర్, నర్సంపేట నియోజకవర్గ బాధ్యుడు, జిల్లా కార్యదర్శి బుర్రి సాగర్, నాయకులు ఒంటరి రాములు, తనుగుల శ్రీకాంత్, జవాజి లక్ష్మణ్, ప్రణయ్, నర్సింహాస్వామి, హరీశ్, కళ్యాణ్, నితిన్ పాల్గొన్నారు.

గొర్రెల బదులు నగదు బదిలీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సారంగం

నర్సంపేట : గొర్రెల పంపిణీకి బదులు లబ్ధిదారులకు నగదు బదిలీ చేయాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నగరబోయిన సారంగం, పరికి మధుకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జూన్ 29న రెండో విడత గొర్రెల పంపిణీలో 12,600 మంది లబ్ధిదారుల్లో కేవలం 520 మందికి మాత్రమే పంపిణీ చేశారని చెప్పారు. 1120 మంది డీడీలు అందజేశారని, 600 మంది డీడీలు కట్టి 9 నెలలుగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తే నిధులు విడుదల చేసే అవకాశం లేని క్రమంలో మిగితా జిల్లాల్లో 12,080 మందికి ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. ఈనెల 9న తలపెట్టిన హైదరాబాద్‌లోని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని గొల్ల కురుమలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు చల్ల మల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కుండే లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు జక్కుల మల్లేశ్, నాంచారి కుమారస్వామి, పోతరబోయిన చంద్రమౌళి, తోటకూరి రాజాలు, కుక్కల సతీశ్, కొమ్ము కట్టయ్య, పైడిపెల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు ఆర్థికసాయం



వరంగల్ : ఆర్థికసాయం అందిస్తున్న మార్కెట్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు



గీసుకొండ : నగదు అందజేస్తున్న సోషల్ సర్వీస్ టీం సభ్యులు

వరంగల్ : తల్లిదండ్రులు లేని నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామానికి చెందిన అనాథ పిల్లలకు వరంగల్ కూరగాయల మార్కెట్ సొసైటీ సభ్యులు, అభయ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు శనివారం రూ.26 వేల సాయం అందించారు. మహేశ్వరానికి చెందిన బండి మానస సెప్టెంబర్ 24న చనిపోగా ఆమె భర్త 8 ఏళ్ల క్రితమే మృతి చెందాడు. ఇద్దరి మృతితో వారి పిల్లలిద్దరూ అనాథలు కావడంతో సాయం అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు బిట్ల కృష్ణ, మహ్మద్ అలీ, అభయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బిట్ల సరిత, రాయిశెట్టి రాధిక, శ్రీను, భాస్కర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు..

గీసుకొండ : మండల కేంద్రానికి చెందిన కోట ఎల్లమ్మ, న్యాతని మల్లికాంబ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాలకు గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంకు మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబాలకు సహాయాన్ని గ్రామ సోషల్ సర్వీస్ టీం సభ్యులు కర్ణకంటి రామ్మూర్తి, ముల్క సత్యనారాయణ, బండారు నరేందర్, రామా కుమారస్వామి, బోడకుంట్ల ప్రభాకర్, ఇనుముల ప్రభాకర్, కోట అశోక్, బరిగెల నాగేశ్ శనివారం అందజేశారు.

సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలి

చెన్నారావుపేట: సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని టీఎస్‌సీపీఎస్ఈయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రవిచంద్ర డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లోలోపే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న రెండు లక్షల సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. మండల అధ్యక్షుడు బానోత్ వెంకన్న మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి సీఎం కేసీఆర్ ఉద్యోగుల పక్షపాతిగా నిలవాలన్నారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా స్వామి, జరుపుల రమేష్, పావని, రమాదేవి, తగరం యాకయ్య పాల్గొన్నారు.

సేంద్రియ పద్ధతులతో నాణ్యమైన పత్తి

పర్వతగిరి : సేంద్రియ పద్ధతులు పాటిస్తే నాణ్యమైన పత్తి పండించొచ్చని పీయూ మేనేజర్ శ్రీధర్ తెలిపారు. ప్రపంచ పత్తి దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ మండలంలోని కల్లెడలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పత్తి సాగులో పురుగు మందులు ఎక్కువగా వాడితే రైతుల, కూలీల ఆరోగ్యమే కాకుండా, పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. బెటర్ కాటన్ ఇనీషియేటివ్ ప్రాజెక్టు సమగ్ర సస్యరక్షణ, నేల, నీటి, జీవవైవిధ్యం, పింజ నాణ్యతలను ప్రోత్సహించడానికి పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో అసోసియేట్ మేనేజర్ హిమవర్షిణి, నవజీవన్ సొసైటీ డైరెక్టర్ రాములు, స్టాఫ్ వెంకన్న, స్కైలాబ్, సుజాత, శ్రీనివాస్, భద్రు, తదితరులు పాల్గొన్నారు.